# న్యాయవాద దంపతులపై దాడి

## తీవ్రంగా ఖండించిన బార్ అసోసియేషన్




**వనం నాగయ్య, కెరటం న్యూస్**

ఖమ్మం కోర్టులో ప్రాక్టీస్ చేస్తున్న న్యాయవాది మోజెస్ క్రిస్టఫర్, మరియు అతని భార్య పై కొందరు వ్యక్తులు విచక్షనా రహితంగా దాడికి పాల్పడ్డారు. గత నెల 24 క్రిష్టఫర్ నివాసం ఉంటున్న అపార్ట్‌మెంట్‌లో ఉన్న సమస్యల పై చర్చించేందుకు సమావేశమయ్యారు. పై ఫ్లాట్‌లో ఉంటున్న వారి నీళ్లు కిందకు జారుతున్నాయనే ఫిర్యాదు పరిష్కారం కొరకు సమావేశం అయ్యారు. కాగా అదే అపార్ట్‌మెంట్‌లో కిరాయికి ఉంటున్న వారు బయట వ్యక్తులను సమావేశానికి పిలిపించి, కుర్చీలో కూర్చొని సమాధానం చెబుతున్న క్రిష్టఫర్ పైన మొదట విచక్షణా రహితంగా, సున్నిత అవయవాల పై దాడి చేశారు. అడ్డు వచ్చిన ఆయన భార్యను కూడా మెడ పై నెట్టి దెబ్బలు కొట్టారు. ఈ ఘర్షణ చాలా సేపు జరిగింది. అదే అపార్ట్‌మెంట్ నివాసులు అడ్డుకున్నా ఆగకుండా అరాచకం సృష్టించారు. ఈ దాడి ఘటన మొత్తం సీసీ టీవీలో రికార్ట్ అయింది. సదరు సీసీ టీవీ ఫూటేజీ తీసుకొని క్రిష్టఫర్ దంపతులు డిసెంబర్ 24న స్థానిక టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అయినప్పటికీ నిందితుల పై ఎటువంటి చర్యతీసుకోలేదంటూ బార్ అసోసియేషన్‌లో ఫిర్యాదు చేయగా, బార్ అసోసియేషన్ స్పందించింది. న్యాయవా దులంతా టూ టౌన్ పోలీస్ స్టేషన్‌కు చేరుకొని క్రిష్టఫర్‌కు మద్దతుగా నిలిచారు. దాడికి పాల్పడిన వ్యక్తుల పై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. న్యాయవాదుల సమక్షంలో సబ్ ఇన్స్‌పెక్టర్ మేడా ప్రసాద్ ఫిర్యాదును స్వీకరించి ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. 294బి, 307, 506, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ ల కింద కేసు నమోదు చేశారు. దాడి హేయం: ముక్త కంఠంతో ఖండిరచిన న్యాయవాదులు ఒక వైపు న్యాయవాదుల రక్షణ చట్టం తేవాలని డిమాండ్ చేస్తుంటే మరోవైపు న్యాయవాదల పై దాడులు పెరిగిపోతున్నాయని న్యాయవాదులు ఆవేదన వ్యక్తం చేశారు. బార్ అసోసియేషన్‌ను ఫిర్యాదు చేయగానే స్పందించిన న్యాయవాదులు సంఘటితంగా పోలీస్ స్టేషన్‌కు చేరుకొని కేసు నమోదు చేయించే వరకు న్యాయవాద దంపతులకు మద్దతుగా నిలిచారు. పాల్గొన్నవారిలో అడ్వకేట్లు మేకల సుగుణారావు, స్వర్ణకుమారి, ఆనంద్, మర్రి ప్రకాష్, చార్లెస్ వినయ్, అయితగాని జనార్ధన్, స్వప్న, కన్నాంబ, ఎక్కిరాల రాంబాబు, తాళ్లూరి దిలీప్, పవన్, వెంకట నారాయణ, గుప్తా, వరుణ్, ఎన్ వెంకటా చారి, విజయశాంతిలతో బాటు పలువురు న్యాయవాదులు సంఘటితంగా నిలిచారు.



## మంత్రి గంగుల తండ్రి మృతికి ఎంపీ నామ సంతాపం

**ఖమ్మం, కెరటం న్యూస్**

రాష్ట్ర బీసీ సంక్షేమం, పౌర, ఆహార ,వినియోగదారుల వ్యవహారాల శాఖల మంత్రి గంగుల కమలాకర్ తండ్రి గంగుల మల్లయ్య మృతి పట్ల బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు.మంత్రి గంగుల తండ్రిని కోల్పోవడం అత్యంత బాధాకరమని విచారం వ్యక్తం చేశారు.వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు నామ పేర్కొన్నారు.మల్లయ్య ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబానికి మానసిక ధైర్యాన్ని ఇవ్వాలని దైవాన్ని ప్రార్థిస్తున్నట్లు నామ పేర్కొన్నారు.

## కంభంపాటి బుచ్చమ్మ మృతికి

## సుడా చైర్మన్ బచ్చు సంతాపం



**ఖమ్మం, కెరటం న్యూస్**

ఖమ్మం ఆర్ అండ్‌బి ఈ.ఈ శ్యాంప్రసాద్ అమ్మగారు కంభంపాటి బుచ్చమ్మ అనారోగ్యంతో చికిత్స పొందుతూ మరణించారు విషయం తెలుసుకున్న ఖమ్మం సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్,మంత్రి గారి పి.ఏ చిరుమామిళ్ల రవి కిరణ్ గార్లు కలిసి ఖమ్మం నగరంలోని శ్రీ రక్షా హాస్పిటల్ ఎదురుగా లలిత రెసిడెన్సి లో వారి నివాసానికి వెళ్లి పార్థివ దేహాన్ని సందర్శించి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బిజీ క్లైమేట్,మరియు ఇతర శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కేపీఎల్‌కు రంగం సిద్ధం

## ఖమ్మం గడ్డపై అంతర్జాతీయ స్థాయి క్రికెట్ టోర్నమెంట్

KPL
KHAMMAM PREMIER LEAGUE
Sponsored by YUVAM

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

అంతర్జాతీయ స్థాయి క్రికెట్ పోటీలు (ఖమ్మం ప్రీమియర్‌లీగ్) కు ఖమ్మంలోని సర్దార్ పటేల్ స్టేడియం ముస్తాబైంది. ఖమ్మం గడ్డపై అంతర్జాతీయ స్థాయి క్రికెట్‌పోటీలు జరుగ నుండటంతో క్రికెట్ ప్రేమికుల్లో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. నేటినుండి 13వ తేదీ వరకూ జరుగనున్న ఈ పోటీల్లో మూడు దేశాల జట్లతో పాటు దాదాపు 10 రాష్ట్రాలనుండి క్రికెటర్లు పాల్గొంటున్నారని కేపీఎల్ చైర్మన్ ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు, ప్రతిష్టాత్మక కేతన్ దేశాయ్ యంగ్ లీడర్ అవార్డు గ్రహీత, డా. కూరపాటి ప్రదీప్ కుమార్ వెల్లడించారు. శ్రీలంక, బంగ్లాదేశ్, నేపాల్ సీనియర్ క్రీడాకారుల ఆంగ్రేంట్ ఉండటం చేయనుండటంతో కేపీఎల్‌పై ఆసక్తి కలిగిస్తోంది. మూడు దేశాలు 10 రాష్ట్రాల క్రీడాకారుల చూడముచ్చటైన క్రికెట్ షాట్లతో ఫోర్లు, సిక్సలతో ఖమ్మంలోని సర్దార్ పటేల్ స్టేడియం మర్మోగనుందని క్రికెట్ అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు క్రికెట్ పోటీ లకు సంబంధించి కేపియల్ చైర్మెన్, వైద్యరత్న డాక్టర్ కూరపాటి ప్రదీప్ వివరాలు వెల్లడించారు. కేపీఎల్ ఇతరదేశాల క్రీడాకారులు సైతం ఇండియా వైపు అందులోనూ తెలంగాణలోని ఖమ్మం జిల్లా వైపు చూస్తున్నాయని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదని అన్నారు. ఇంటర్నేషనల్ లెవల్ టోర్నమెంట్స్ నిర్వహణలో హ్యాట్రిక్ సాధించి అంతర్జాతీయ స్థాయి ఖ్యాతిని పొందిన ఖమ్మం గడ్డ ఇదని కితాబిచ్చారు. తెలంగాణా రాష్ట్రంలోని ఖమ్మం జిల్లా కేంద్రంలోని స్థానిక సర్దార్ పటేల్ స్టేడియంలో ఐటీసీఎఫ్ క్లబ్ అంతర్జాతీయ స్థాయి ఆల్‌ఇండియా టి20 క్రికెట్ ఫెడరేషన్, ఖమ్మం మెన్స్ ప్రీమియర్ లీగ్ డే క్రికెట్ మ్యాచ్‌లు నేడు అట్టహాసంగా ప్రారంభం కానున్నాయని అన్నారు. నిర్వాహకులు డా.ప్రదీప్‌కుమార్ ఇప్పటికే మహిళా టి 20 అంతర్జాతీయ స్థాయి క్రికెట్ పోటీలు ఖమ్మం జిల్లా కేంద్రంలో వరుసగా4సార్లు టోర్నమెంట్ లు నిర్వహించిన ఘనత కూడా వీరికే దక్కిందని చెప్పవచ్చు. ఈనెల 5వతేదీ నుంచి 13వరకు తెలంగాణా రాష్ట్రంలోని ఖమ్మం జిల్లా కేంద్రంలోని స్థానిక సర్దార్ పటేల్ స్టేడియంలోజరిగే అంతర్జాతీయ స్థాయి మెన్స్ టి-20 క్రికెట్ ఖమ్మం ప్రీమియర్ లీగ్ (కేపియల్) డే-క్రికెట్ మ్యాచ్‌లలో ప్రత్యర్థులతో తలడెందుంకు ఇప్పటికే శ్రీలంక, నేపాల్ దేశాలు, రాజస్తాన్, ఢిల్లీ, హిమాచల్ ప్రదేశ్, పంజాబ్, తెలంగాణ, జమ్ము కాశ్మీర్, రెండు లోకల్ టీమ్‌లతో కలుపుకుని మొత్తం 10 రాష్ట్రాల క్రీడాకారులు ఖమ్మంకు చేరు కున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ డైరెక్టర్లు సందీప్ ఆర్య, నరేష్, టోర్నమెంట్స్ సపోర్టస్ వీర్లరవి, రాజస్తాన్ మార్బుల్ భవర్ గుర్జార్, స్పోర్ట్స్ ఎవెన్యూ నసీమ్, మోసిన్, కోచ్ మతీన్ పాల్గొన్నారు.



